# కేటీఆర్ పర్యటనలో అపశృతి



**కుత్బుల్లాపూర్** విడియో తీస్తుండగా గుండె నొప్పితో కుప్పకూలిన ఆజ్ తక్ చానెల్ కెమెరామెన్ దామోదర్.. గమనించిన పోలీసులు స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు.ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి తరలింపు చికిత్స పొందుతూ దామోదర్ మృతి. మృతదేహం గాంధీ మార్చురికి తరలింపు.

# నోటిద్వారా థైరాయిడ్ శస్త్రచికిత్సలో లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ మరో విజయం

**కాప్రా ,** ఈస్ట్ హైదరాబాద్‌లోని ఈ.సి.ఐ.ఎల్ ప్రాంతంలో ఉన్న లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ వైద్యులు అరుదైన నోటిద్వారా థైరాయిడ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహిం చారు. 60 ఏళ్ల వ్యక్తికి గొంతులో థైరాయిడ్ నాడ్యుల్స్ సమస్యతో తీవ్ర అసౌకర్యం ఉండడంతో ఆసుపత్రిని సంప్రదించగా, వైద్య బృందం అన్ని పరీక్షలు చేసిన తర్వాత నోటిద్వారానే శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించింది.సాధారణంగా థైరాయిడ్ శస్త్రచికిత్స చేస్తే మెడపై కట్ వేసి మచ్చ మిగిలిపోవడం సాధారణం. అయితే లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ వైద్యులు ట్రాన్స్ ఓరల్ ఎండోస్కోపిక్ థైరాయిడ్ వెస్టిబ్యులర్ విధానం (ద్వారా నోటిలో చిన్న దారులు చేసి, బయట ఎక్కడా మచ్చలు లేకుండా శస్త్రచికిత్సను పూర్తిచేశారు. ఈ విధానం ఎంతో నైపుణ్యం, అనుభవం అవసరపడే చికిత్స కావడంతో వైద్యవర్గాలు ఈ విజయాన్ని అరుదైన ఘనతగా అభివర్ణించాయి.శస్త్రచికిత్స అనంతరం కేవలం 24 గంటల్లోనే రోగి లేచి నడవగలగడం వైద్యులకు మరింత సంతృప్తి కలిగించింది.ఈ సందర్భంగా ఆసుపత్రి చైర్మన్, ప్రధాన శస్త్రచికిత్స నిపుణుడు డా. జె.ఎస్. రాజ్‌కుమార్ మాట్లాడుతూ,"నోటిద్వారానే థైరాయిడ్ శస్త్రచికిత్స చేసి రోగికి ఎలాంటి మచ్చలు లేకుండా త్వరగా కోలుకునే అవకాశం కల్పించగల గడం మా ఆసుపత్రి సమష్టి కృషికి నిదర్శనం. ఈస్ట్ హైదరాబాద్ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు.ఈ శస్త్రచికిత్సలో డా. జె.ఎస్. రాజ్‌కుమార్‌తో పాటు డా. కల్నల్ కె.ఆర్. రావు, డా. కరుణాకర్, డా. ప్రఫుల్ మరియు డా. భార్గవ పాల్గొన్నారు. అత్యాధునిక పరికరాలు, నైపుణ్యం కలిగిన నిపుణ వైద్యుల బృందంతో తులసి హాస్పిటల్ ఈ ప్రాంతంలో విశ్వసనీయ వైద్య కేంద్రంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.ఇది ప్రింట్ మీడియా పద్ధతిలో, పూర్తిగా తెలుగులో, ప్రజలకు అర్థమయ్యే రీతిలో రూపొందించబడింది.




# వడియారం గ్రామ ఆడబిడ్డగా వస్తున్న ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**- ఆకుల సప్న రమేష్**



**చేగుంట డిసెంబర్ 4 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం వడియారం గ్రామంలో స్థానిక సంస్థల రిజర్వేషన్ బిసి జనరల్ గా వచ్చినది, ఒక మహిళ సర్పంచ్ గా పోటీ చేస్తున్నాను.వడియారం గ్రామ ప్రజలు అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే వడియారం గ్రామాన్ని అభివృద్ధి చే సేందుకు అహర్నిశలు కృషి చేస్తాను. అభ్యర్థి ఆకుల స్వప్న రమేష్ అన్నారు. నేను పిజీ వరకు చదువుకున్నాను. ప్రతి ఒక్కరు తనకు సహకరించి వారి యొక్క అమూల్యమైన ఓటు ను తనకు వేసి గెలిపిస్తే ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కి తోడ్పడుతానని వారన్నారు,రాష్ట్ర ప్రభుత్వ నిధులు,కేంద్రం నుంచి వచ్చే నిధులు దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి వినియోగిస్తాను అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క పతకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తానన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తాను అని అన్నారు. గ్రామ ప్రజలు తనను భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించాలని ఆమె కోరారు.

# కాప్రాలో కల్వకుంట్ల కవిత 'జనంబాట' ప్రజాసమస్యలపై తీవ్ర ఆవేదన






**కాప్రా ,**
ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'జనంబాట' కార్యక్రమంలో ప్రజలను కలిసారు. ఈసీఐఎల్ చౌరస్తా నుండి సైనిక్‌పురి వరకు కాప్రాకు చెందిన యువ నాయకుడు గోగికర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించగా, తరువాత కాప్రాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించారు.ఉప్పల్ నియోజకవర్గంలో మౌలిక వసతుల నుండి ప్రజా సేవల వరకు అనేక సమస్యలు స్థానిక ఎమ్మెల్యే వాటి పరిష్కారంలో ఎలాంటి చొరవ చూపలేదన్నారు. ఇటీవల జరిగిన మహా కుంభమేళాలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం కనీస పరామర్శ కూడా అందించలేదని, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ఇద్దరూ స్పందించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రెండు లక్షల పరిహారం ఇప్పిస్తానన్న ఎంపీ మాట నిలబెట్టుకోకపోవడం బాధాకరమన్నారు.అలాగే శ్రీకృష్ణాష్టమి రోజు విద్యుత్ షాక్‌తో మరణించిన కుటుంబాలను కూడా ప్రజాప్రతినిధులు పరామర్శించకపోవడం పట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు ఉద్యోగాలు, ఆర్థిక సాయం అందించాలనే హామీలు మాటల్లోనే మిగిలిపోయాయని ఆమె విమర్శించారు. అదేవిధంగా, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆడబిడ్డలకు చేరుకోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందన్న సందేశాన్ని స్పష్టం చేస్తూ"అడుగడుగునా మా కార్యకర్తలతో కలిసి ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిందే" అని కవిత ప్రకటించారు.ఈ సందర్భనతో కాప్రా ప్రాంతంలో రాజకీయ ఉత్సాహం నెలకొాగా, స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా కవితకు వివరిస్తూ ఆశాభావం వ్యక్తం చేశారు.

# హామీ ఇస్తున్న ఆదరించండి అభివృద్ధి చేస్తా, కొండి మల్లేశం

**చేగుంట డిసెంబర్ 04 మెదక్ టుడే న్యూస్**



చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన, కొండి మల్లేశం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న నన్ను, పోలంపల్లి గ్రామ ప్రజలకు అక్కాచెల్లెండ్ల కు అన్నాదమ్ములకు యువతకు నమస్కరిస్తూన్న, సర్పంచ్ బరిలో ఉన్నందుకుగాను గ్రామంలో ముఖ్యమైన సమస్య నీటి సమస్య ఇందుకుగాను ప్రణాళిక తయారు చేసి ఇంటింటికి మంచినీరు మరియు పరిశుభ్రత అందిస్తానని అదే విధంగా యువతకు మంచి సందేశాన్ని అందిస్తూ ఉపాది మార్గాలను చూపిస్తానని మరియు గ్రామ చౌరస్తా వద్ద మహిళలు రాత్రిపూట బస్సు దిగి రావడానికి బయపడుతున్నారు కావున అక్కడ హైమాస్ట్ లైట్ వేయించి అక్కడ ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేస్తా అలానే గ్రామంలో మెయిన్ చౌరస్తాల వద్ద కూడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానాని హామి ఇస్తున్నాను,అలానే అర్హులైన అందరికీ పింఛన్లు వచ్చేలా, కృషి చేస్తాను, అని అన్నారు.ం

# 336 సర్వే నెంబర్ లో 2000 గజాల భూమి మాయం







**కుత్బుల్లాపూర్ శేర్లింగంపల్లి**
తులసి నగర్ ఆల్విన్ కాలనీ కూకట్ పల్లి మండలం లో సర్వే నంబర్ 336 లో ప్రభుత్వ భూమి లో 2000 గజాల భూమిని భూ కబ్జాదారులు ఇష్ట ను సరగా అక్రమ నిర్మాణాలు నిర్వహిస్తున్నారు.ఎలాటి పర్మిషన్ లేకుండా బాలకృష్ణ. యాద గిరి.పూర్ణ చెందేర్ అక్రమగా వెంచర్ లు నిర్వహించి అక్రమగా సంపాదనలు సంపాదిస్తున్నారు. వెంటనే ప్రభుత్వ భూమిలని గమనించి వాటిని కాపాడాలి అన్ని స్థానిక ప్రజలు కోరారు.

# ఘనంగా వనదుర్గమ్మ పల్లకీ సేవా



**పాపన్నపేట,డిసెంబర్,4, మెదక్ టుడే న్యూస్**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. గురువారం పౌర్ణమి పురస్కరించుకొని వనదుర్గా క్షేత్రంలో పల్లకీ సేవా వైభవంగా నిర్వహించారు.ఉత్సవ విగ్రహాన్ని పల్లకీ లో ప్రతిష్టించి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ అమ్మవారి కీ ప్రత్యేక పూజలు నిర్వహించి,పల్లకీ ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు.భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మాతను దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

